ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 01 | ఏప్రిల్, 2026 | పేజీలు :6

# ఓటరు జాబితా ప్రక్షాళనకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

జిల్లా ఎన్నికల రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో తహశీల్దార్లు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయి అధికారి (బిఎల్ఓ) ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి ఓటర్ల వివరాలను సరిచేయనున్నారని తెలిపారు. ఎన్నికల సంగం ఎస్ఐఆర్ నిర్వహణ తేదీలు ప్రకటించగానే షెడ్యూల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఆయన తెలిపారు. ముసాయిదా నమూనా తదుపరి ఓటరు జాభితా ప్రకటించి తదుపరి అభ్యంతరాలు తీసుకుంటామని తదుపరి తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు.

రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి, బీఎల్ఓలకు సహకరించడం ద్వారా ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




### అత్యవసర పరిస్థితుల్లో...

# సేవలు అందిస్తున్న వైద్యులు, పోలీసులు

విద్యాసంస్థల్లో పెనుభూతంగా మారిన ర్యాగింగ్

పోలీస్ కమిషనర్ రష్మీ పెరమాళ్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** అత్యవసర పరిస్థితుల్లో సమాజానికి సేవలు అందించేది వైద్యులు, పోలీసులేనని సిద్దిపేట పోలీసు కమిషనర్ రష్మీ పెరమాళ్ స్పష్టం చేశారు. లక్ష్మక్కపల్లి ఆర్వీఎం మెడికల్ కళాశాలలో జరిగిన అరైవ్ ఆలైవ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై చైర్మన్ డాక్టర్ యాకయ్యతో కలిసి ప్రసంగించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మక చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో నిత్యం మృత్యు వార్తలు వింటుండగా, మితిమీరిన వేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన రాహిత్యం, రాంగ్ రూట్లో డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం తదితర ఇందుకు కారణాలని తెలిపారు.

సరైన ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఆత్మరక్షణ కోసం హెల్మెట్ ధరించడం, సీడ్ బెల్ట్ పెట్టుకోవడం, నిర్దేశిత వేగంలో వాహనాలు నడపడం వంటి చర్యలతో ప్రమాదాలు తగ్గించవచ్చనని సూచించారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, గంజాయి వంటి నిషేధిత ఉత్ప్రేరకాలను వినియోగించడం శారీరక మానసిక ఆరోగ్యాలకు హానికరమని చెప్పారు. సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతుండగా, చదువుకున్న యువత అత్యాశకు పోయి నేరస్తుల చేతిలో చిక్కి ఆర్థికంగా నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

కాలేజీలలో ర్యాగింగ్ సవాలుగా మారిందని, విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉంటూ తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మేలగాలని చెప్పారు. సమాజంలో 24 గంటలు విధులు నిర్వహించే పోలీసులు, డాక్టర్ల మధ్య సమన్వయం అవసరమని, సమిష్టి కృషితో ప్రజల ప్రాణాలను భద్రత కలిగించే విధంగా బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో సిద్దిపేట పోలీసులు ముందుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ యాకయ్య, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఏసిపి నర్సింలు, రూరల్ సీఐ రవిరాజు, ట్రాఫిక్ సీఐ మురళి, ఎస్ఐ రఘుపతి, సిఐఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి కుటుంబాలను అదుకోవాలి

* సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎండి అబ్దుల్ రషిద్ డిమాండ్

**ప్రజాపక్షం/మరిపెడ:** తెలంగాణలో ప్రస్తుతం పేద,మధ్య తరగతి కుటుంబాలు సోంత ఇంటి కల నేరవేర్చుకోవాలనే ఆశతో అప్పులు చేసిన సరిపోక రేకుల షేడ్లు,గూన పేంకుల ఇళ్ళలలో నివాసం ఎర్పాటు చేసుకోని దుర్భర పరిస్థితిలలో జీవించడం దురదృష్టం అని,అటువంటి కుటుంబలను అదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషిద్ అన్నారు.

మంగళవారం ఆయన మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలో పేద,మధ్యతరగతి కుటుంబాల ఇళ్ళను సందర్శించి అవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మట్లడుతూ ఇటువంటి కుటుంబాలు గృహ నిర్మణ పథకాల పరిదిలో చేరకపోవడం వలన నష్టపోతున్నరని, ఆర్థిక శక్తి లేక అర్ధంతరంగా నిలిచిన,పూర్తిగా నిర్మణం కాని ఇళ్ళలోనే నివాసం ఉంటున్నారనీ, దీంతో వారి జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని,త్వరలో ప్రభుత్వం ఇవ్వనున్న ఇందిరమ్మ ఇళ్ళ రెండో జాబితలో ప్రత్యేకంగా గుర్తించి వీరికి ఆవాకశాం కల్పించాలనీ, రేకులు, గూనపేంకులు తోలగించి సిమెంట్ స్లాబ్‌లతో పటిష్టమైన ఇళ్ళుగా మర్చేందుకు ఆవసరం అయిన ఆర్థిక సహయం అందించాలనీ, సమస్య తీవ్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవలని ఆయన డిమండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన వెంట కార్యకర్తలు,నాయకులు,ప్రజలు,తదితరులు ఉన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో 290 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసి, సుమారు పదివేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న రాష్ట్ర మహిళా సోదరీమణులను అభినందిస్తూ భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక వినూత్న పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళలపై ఉన్న ఆర్థిక భారం తగ్గడమే కాకుండా,వారి స్వేచ్ఛాయుత ప్రయాణాలకు మరింత సౌలభ్యం కలిగిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు ఉద్యోగాలు,వ్యాపారాలు, విద్యా అవకాశాలను సులభంగా పొందగలుగుతున్నారని వివరించారు. మహిళలు పెద్ద ఎత్తున ఆర్టీసీ సేవలను వినియోగించడం వల్ల సంస్థకు కూడా ఆదాయం పెరిగిందని, ఇది ప్రభుత్వం, ప్రజలకు రెండింటికీ లాభదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మహిళలకు శాలువలతో సన్మానం చేసినారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

పాఠశాల, సఖీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ :** పాఠశాలలో మధ్యాహ్న బోజనం నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ఆదేశించారు. మంగళవారం జనగామ మండలంలోని అడవికేశ్వాపూర్, గ్రామ పరిధిలో గల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వద్యార్థులకు అందుతున్న విద్యా భోదన, మౌళిక వసతులు, మధ్యాహ్న భోజనం అమలు వంటి అంశాలను పర్యవేక్షించారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ విద్యార్థులో స్వయంగా మాట్లాడారు. చదువుపై దృష్టి పెట్టాలని, పాఠశాలలపై అవగాహన ఉండాలని, చదువు భవిష్యత్తుకు పునాధి అనే విషయాన్ని మరిచిపోవద్దు అన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పెట్టాలనే విషయం తెలుసా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యత, వంట విధానం, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విధ్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో అన్ని సదుపాయాలు సంవృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న పోషకాహారం, సేవలు, సౌకర్యాల గురించి ఆరా తీశారు. చిన్నారుల ఎత్తు, బరువు, కొలలతను పరిశీలించి వారి ఆరోగ్య స్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని ఆహార పధార్థాలు, నాణ్యత, వండే విధానం, పరిశుభ్రతా చర్యలు, తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో ముఖ్యమని అంగన్‌వాడీ సిబ్బంది భాధ్యతగా పనిచేసి పిల్లలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం సఖి కేంద్రంలో బాధిత మహిళలకు అందిస్తున్న కౌన్సిలింగ్, న్యాయ సహాయం, వైద్యసేవలు, తాత్కాలిక ఆశ్రమమం గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళల సమస్యలు పరిష్కరించడంలో సఖి కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ తనిఖీలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గడ్డి మందు నిషేధించడాన్ని స్వాగతిస్తున్నా

బి.ఆర్.ఎస్. మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గడ్డి మందు పారాక్వాట్ ను నిషేధిస్తూ రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వం తీర్మానం చేయడం పట్ల బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వినోద్ కుమార్ స్వాగతించారు.గడ్డి మందు వల్ల జరుగుతున్న దుష్పరిణామాలు, వందల సంఖ్యలో మనుషులు, యువతి, యువకులు ఆత్మహత్యలు చేసుకుంటుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్న విషయాన్ని ప్రస్తావిస్తూ గత రెండు నెలలుగా తాను గళమెత్తి పోరాడుతున్నానని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

గత రెండు నెలలుగా తాను చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని వినోద్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

గడ్డి మందును నిషేధించాలని గత ఫిబ్రవరి 21న బంజారా హిల్స్ తెలంగాణ భవన్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి గడ్డి మందును నిషేధించాలని కోరానని తెలిపారు.

## 17,18 తేదీలలో డిహెచ్ పిఎస్ రాష్ట్ర మహాసభలు

### డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్

**ప్రజాపక్షం/హనుమకొండ :** దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్) తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలు వరంగల్‌లో ఏప్రిల్ 17,18 తేదీలలో జరిగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని డీహెచ్ పీఎస్ నాయకులు కోరారు. మంగళవారం మహాసభల పోస్టర్లను హనుమకొండ జిల్లా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ మాట్లాడుతూ ఈ దళిత దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర మహాసభలకు హనుమకొండ జిల్లాలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు రాజారపు రత్నం, మునిగాల బిక్షపతి, కొట్టపాక రవి,రొంటాల దేవా, వక్కల ప్రదీప, శ్రీనివాస్, బొడిగే కమలాకర్, మేకల శంకర్,భువన్ కుమార్, తదితర నాయకులు హాజరైనారు.

## విద్యుత్ షాక్ తో ఒప్పంద ఉద్యోగి మృతి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హనుమకొండ గుండ్ల సింగారం గ్రామానికి చెందిన విద్యుత్ శాఖలో ఒప్పంద ఉద్యోగ కార్మికునిగా పని చేస్తున్న గాదె పున్నం చందర్ విధులు నిమిత్తం విద్యుత్ స్తంభం పైన విద్యుత్ వైరు సరి చేసే క్రమంలో విద్యుత్ షాకుకు గురై కింద పడడం జరిగింది. తలకు తీవ్రమైన గాయం ఏర్పడింది. త క్షణమే స్పందించి హాస్పిటల్ తీసుకుని చికిత్స తీసుకుంటూ ఉదయం మరణించడం జరిగింది. తన తోటి ఉద్యోగి మరణ వార్త విన్న ఉద్యోగులు శోక సముద్రంలో మునిగారు. గుండ్ల సింగారంలో పున్నం చందరం మరణ వార్త తెలిసిన వెంటనే గ్రామంలో విషాద శాయాలు ఆలుముకున్నాయి. మృతునికి భార్య,పాప,బాబు ఉన్నారని తెలుస్తున్నది. తక్షణమే విద్యుత్ శాఖ వారు నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన చంగెల్లి శ్రీనివాస్ కూలి పని చేస్తున్న క్రమంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతుడికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు రోటరీ క్లబ్ అండ అభినందనీయం

### మండల విద్యాశాఖ అధికారి మాముసూరు శ్రీధర్

### వర్ధన్నపేట పాఠశాలకు రూ.1.40లక్షల విలువైన సామగ్రి పంపిణీ




**వర్ధన్నపేట/ప్రజాపక్షం :** సమాజంలో పేద విద్యార్థులు అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలకు రోటరీ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలు అండగా నిలవడం ఎంతో అభినందనీయమని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ కొనియాడారు. మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు ఆర్టీ ఎన్.వి.బాలకోటి రెడ్డి, కళ్యాణ్ పొంగులూరి, లక్ష్మి విసి రెడ్డి, డాక్టర్ బాలకోటయ్యల చేతుల మీదుగా పాఠశాలకు అవసరమైన సుమారు రూ.1,40,000 విలువైన ఫర్నిచర్, ఫ్యాన్లు, సౌండ్ సిస్టం, ఆల్మారాలు, బీరువాలు, విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవెల్లి రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ప్రధానమైన పిల్లర్ల వంటి వారని, విద్యార్థులకు కేవలం అక్షరజ్ఞానమే కాకుండా విలువలతో కూడిన విద్యను అందించాలని కోరారు. చదువు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తే, సంస్కారం మరియు విలువలు జీవితాన్ని నిలబెడతాయని వారు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్, ఉపాధ్యాయులు బ్యుల బెట్రీస్, డి. రాజకుమారి, ఎం. అనిత, ఎండి. రహీం, టి. శ్రీనివాస్, జి. సురేష్, సర్వ సుల్తానా, రిజ్వాన, గాయల సుమన్ పాల్గొన్నారు.

## ముగిసిన స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్స్ సెలక్షన్స్ విజయవంతంగా మంగళవారం ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ ఎంపికల్లో మొత్తం 55 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎంపిక ప్రక్రియను ఇంచార్జ్ డివైఎస్ఓ శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించారు. ఈ సెలక్షన్స్‌లో ఎంపికైన విద్యార్థులు ఈనెల 27 నుంచి హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్లో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ ఎంపికలు యువ క్రీడాకారులకు మంచి వేదికగా నిలిచాయని, భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులు ముందుకు రావాలని అయన సూచించారు. రెండు రోజులపాటు మెడికల్ సిబ్బంది సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌ఏ కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు

## పౌరహక్కుల దినోత్సవంపై పట్టింపులేని అధికారులు

### పబ్లిక్ లేకుండా పౌరహక్కుల దినోత్సవం

### సమాచారం ఇవ్వకుండా మీటింగ్ నిర్వహిస్తున్నరని అధికారుల నిలదీత



**ప్రజాపక్షం/నర్సింహులపేట :** ప్రతి నెల 30న పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి ప్రజలకు ముఖ్యంగా బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించి,పౌరహక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని నిబంధనలు ఉన్న చాల గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నామమాత్రంగా జరుగుతున్నాయి. మండలంలోని జయపురం గ్రామంలో మంగళవారం అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం పట్ల కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల యాకుబ్ అక్కడున్న అధికారులను నిలదీశారు.తమ గ్రామంలో ఇలాంటి మంచి ప్రోగ్రాం నిర్వహించడం చాల సంతోషమని కానీ గ్రామంలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా నిర్వహించడం పట్ల మండ్డిపడ్డారు.ప్రజలకు అవగాహన కల్పించాల్సిన కార్యక్రమంలో ప్రజలు లేకపోవడం చాల బాధకరమైనా విషయమన్నారు.తూతుమంత్రంగా పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం సరికాదని పౌరహక్కులపై అధికారులకు కనీస పట్టింపు లేదని కార్యక్రమం నుండి వెళ్లిపోయారు. అనంతరం అక్కడున్న కొద్దిమందితో ప్రోగ్రాం నిర్వహిచి పౌరహక్కుల గురించి వివరించి ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్,ఎస్సై మాలోతు సురేష్,ఆర్ఐ అఖిల్,జీపీవో భిక్షపతి,పంచాయితీ కార్యదర్శి మద్ది వినోద్ పాల్గొన్నారు.

## గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/గార్ల :** మండల పరిదిలోని ముత్తితండా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాలణ గిజనసంఘం ఆద్వర్యంలో గ్రామస్తులతో కలిసి స్థానిక మండల విద్యుత్ కార్యాలయంలో మండల విద్యుత్ అధికారికి మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాలన గిజనసంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ మాట్లాడుతూ మండల పరిదిలోని ముత్తి తండా గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పలు విద్యుత్ సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులను ఎదురుకొంటున్నారని అన్నారు. గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ కాలి పోయిందని దాని స్థానంలో కొత్తది ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో ప్రమాదకరంగా అతి క్రిందకు వేలాడుతున్న త్రి ఫేస్ విద్యుత్ వైర్లను సరిచేయాలని కోరారు. గతంలో సిజిఆర్ఎఫ్ కు పలు మార్లు పిర్యాదు చేసామని అయినా ఇంత వరకు సమస్య పరిస్కారం కాలేదని వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి గ్రామంలోని విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రయంలో గ్రాస్తులు రున్వాల్, వీరన్న, రాజేష్, బి.కిషన్, తదితరులు పాల్గోన్నారు.

## బేసిక్స్‌పై విద్యార్థులు పట్టు సాధించాలి

### నిట్ ప్రొఫెసర్ డాక్టర్ మార్క శంకర్ నారాయణ

**ప్రజాపక్షం/వేలేరు :** విద్యార్థులు భౌతిక శాస్త్ర బేసిక్స్‌పై పట్టు సాధించినప్పుడు సబ్జెక్టు సులభంగా అర్థం అవుతుందని ఎన్ఐటి విద్యావిభాగం ప్రొఫెసర్ డాక్టర్ మార్క శంకర్ నారాయణ అభిప్రాయబడ్డారు వేలేరు గురుకుల పాఠశాలలో 10వ తరగతి పరీక్షల సందర్భంగా ఫిజిక్స్ మేడ్ ఈజి అనే టాపిక్ పై ప్రసంగించారు. నిత్యజీవితంలో ప్రతి అంశం భౌతిక చలన సూత్రాలపై ఆధారపడి పనిచేస్తాయన్నారు. ప్రకృతి లో జరిగే ప్రతి ఘటన భౌతిక శాస్త్రంతో ముడి పడి ఉంటుందన్నారు. ఫిజిక్స్ ని చాలా మంది విద్యార్థులు కఠిన సబ్జెక్టు గా భావిస్తారు కాని హేతుబద్ధంగా చదివితే సులభం అవుతుందన్నారు.. కష్టపడి చదవుకుండా ఇష్టపడి చదవాలన్నారు. పరీక్షలంటే భయంతో కాకుండా ప్రణాళిక బద్ధకంగా చదివితే విజయం సాదిస్తారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు



**ప్రజాపక్షం/పరకాల :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా పని చేస్తూ ముందుకు సాగుతానని అన్నారు.పరకాల నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్న డాక్టర్ కాళి ప్రసాద్ రావు ను బిజెపి రాష్ట్ర నాయకత్వం ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించిన విషయం తెలిసింది. రాష్ట్ర పార్టీ తనపై నమ్మకంతో కార్యవర్గ సభ్యుడిగా నియామకం చేసినందుకు ఆయన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో పెట్టిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి పార్టీ అభివృద్ధికి ఎదుగుదలకు నియోజకవర్గంలోని నాయకులను కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానన్నారు.తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, జిల్లా పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




## టిఎన్జీవో నాయకులకు టిఎన్‌జిఓస్ ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టిఎన్‌జిఓస్ యూనియన్) రాష్ట్ర అధ్యక్షుడిగా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా హుస్సేనీ ముజీబ్, కోశాధికారిగా ఎస్.ఉమాదేవి, అసోసియేట్ అధ్యక్షులుగా కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, హనుమకొండ జిల్లా నుంచి ఉపాధ్యక్షునిగా భూక్యా రాము నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా టీ ఎన్ జి ఓస్ భవన్ నాంపల్లి లో హనుమకొండ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు,జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్,గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, మొయిజ్, లక్ష్మి ప్రసాద్,ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.

## గూడూరు సిఐను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకలు

**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు మండలంలో నూతంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ)గా బాధ్యతలు స్వీకరించిన వర్స వినయ్ కుమార్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకలు మార్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్బంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షడు చిట్టె వెంకన్న మండల యూత్ అధ్యక్షుడు బొల్లికోండ మధు జిల్లా కార్యదర్శి అ్రెం వీర స్వామి మ్రిమిట్ట సర్పంచ్ పున్నంచందర్ గెండేంగ మాజీ సర్పంచ్ రవిసింగ్ రాథోడ్ మండల నాయకలు చీకటి శ్రీనువాస్ బాలునాయక్ సతీష్ తదితరులు పాల్గోన్నారు.

## కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్లకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** నూతనంగా ఎన్నికైన కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం డైరెక్టర్లు దొడ్ల అశోక్,కుంభం పద్మలను మంగళవారం కాంగ్రెస్ పార్టీసీనియర్ ఆయకుడు కట్కం అశోక్ స్వగృహంలో కాంగ్రేస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజ బాబు,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్, శ్రీనివాస్ రెడ్డి,విలాస్ రావు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.ఈ ప్రాంత నాయకులను గుర్తించి డైరెక్టర్లుగా నియమించడం ఈ ప్రాంత ప్రజలకు గౌరవమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోట సమ్మయ్య,మండల అధికార ప్రతినిధి బుర్ర శివరాజ్,సీనియర్ నాయకుడు మోతె సాంబయ్య,పర్వవేని లచ్చయ్య,మధు నేత తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే పాఠశాల తనిఖీ

**ప్రజాపక్షం/కాటారం;**మండలకేంద్రం లోని జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలను మంగళవారం స్థానిక తహసీల్దార్ కస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా వంటగది,స్టోర్ రూం,డైనింగ్ హాల్‌ను సమగ్రంగా పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి భోజనం నాణ్యత,ఆర్ ఓ ప్లాంట్ పనితీరు వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతను తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు.విద్యార్థుల ఆర్యోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార నాణ్యత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో మద్యం సీసాలు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** బస్టాండ్ ప్రాంగణం మందుబాబులకు అడ్డాగా మారిందని స్థానిక ఉప సర్పంచ్ షన్ను, వార్డు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బస్టాండ్ ఆవరణలో ఎక్కడపడితే అక్కడ మద్యం సీసాలు కనిపించడంతో వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రయాణికులు వేచి ఉండే ప్రదేశాలలోనే సీసాలు కుప్పలుగా ఉండడం వల్ల మహిళలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం సీసాలను ఒకేచోట పోగు చేసి పారిశుద్ధ్యం పట్ల అశ్రద్ధ వహిస్తున్న తీరును నిరసించారు. బహిరంగంగా మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులను కోరారు. బస్టాండ్‌లో నిఘా పెంచాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎదుల నవీన్; స్థానిక నాయకులు సింగారం ధర్మేంద్ర, బోడాసు సాయి కుమార్, పిల్లల సాయి, పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రజాపక్షం / జనగామ :** సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో అధికారులు కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజాపాలనపై మంగళవారం డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులతో ప్రభుత్వ పథకాలు, ప్రజా పాలనప్రగతి ప్రణాళికపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎప్రిల్ 2న జరిగే గ్రామ సభలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలు తప్పనిసరిగా పాటిసూప్తే జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులను ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిరుపేదల సంక్షేమ కోసం అమలు చేస్తున్న పథకాలతో పాటు కొత్తగా అమలు చేయన్ను తొలి



ముద్దర, ఇందిరమ్మ కుంట జీవిత భీమా పథకం, పాఠశాల విద్యార్థులకు అల్పాహారం వంటి పథకాలను విజయవంతం చేయడం కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓలు గోపిరాం, వెంకన్న, జిల్లా పరిషత్ సీఈఓ మాధురిషా, డిపిఓ వెంకటరెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ, రవాణ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో పెద్దపీట

### పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ 2026 27 సంబంధించిన అంచనా బడ్జెట్ 100కోట్ల 86 లక్షల అంచనా బడ్జెట్ ను మున్సిపల్ కమిషనర్, చైర్మన్ బుర్ర కొమురయ్య అధ్యక్షతన మున్సిపల్ సమావేశంలో ప్రవేశపెట్టారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ బడ్జెట్ సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్ అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ సమక్షంలో పాలకవర్గం మున్సిపాలిటీ అంచనా బడ్జెట్ కు ఆమోద ముద్ర వేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ఈ బడ్జెట్ పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని, బడ్జెట్ లో ఉన్న లోటుపాట్లను సవరించుకునే అవకాశంఉందని, ప్రాధాన్యత ఉన్న వాటికి అధిక నిధులు కేటాయించుకునే వెసులుబాటును, అవసరం లేని వాటికి తగ్గించుకొని పాలకవర్గం నిర్ణయంతో మళ్లీ మార్పులు చేసి, ప్రాధాన్యతను




బట్టి బడ్జెట్ ను కేటాయించుకోవచ్చు అని తెలిపారు. పట్టణ మౌలిక వసతుల కల్పనకు ప్రజా అవసరాలకు అధిక ప్రాధాన్యతని ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా పట్టణ జంక్షన్ల అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ లు, సైడ్ డ్రైనేజీలు సిసి రోడ్లకు సంబంధించి అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ బడ్జెట్ లో ప్రవేశ పెట్టిన ప్రతి పైసాను పట్టణ అభివృద్ధి ప్రజా అవసరాల కోసం ఉపయోగించే విధంగా పాలకవర్గం పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అప్పం కిషన్, వేముల జ్యోతి శ్రీకాంత్, గండ్ర హరీష్ రెడ్డి, బొంతల సతీష్, వేషాల రాజు, బీర్ల కమల 30 వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## క్షౌరశాలల విద్యుత్తు బిల్లులు వసూలు చేయడం నిలిపివేయాలి

**ప్రజాపక్షం/ములుగు :** క్షౌరశాలల విద్యుత్తు బిల్లులు వసూలు చేయడం నిలిపివేయాలని ప్రభుత్వం క్షౌరశాలల విద్యుత్ సబ్సిడీ బిల్లు వెంటనే విడుదల చేయాలని జిల్లా సంఘం గౌరవ అధ్యక్షుడు జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ విద్యుత్ శాఖ ములుగు జిల్లా అధికారికి నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం జంపాల రవీందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో క్షౌరశాలలకు విద్యుత్ సబ్సిడీ అమలు చేయడం జరిగిందని, దాని మూలాన సెలూన్ షాప్ యజమానులకు కొంత ఉపశమనం లభించింది. అదే సబ్సిడీని ఈ ప్రభుత్వం కూడా ఎక్కడ నిలిపివేయకుండా కొనసాగిస్తూ ఉందని, అయినా కూడా విద్యుత్ శాఖ అధికారులు సెలూన్ షాపు యజమానులపై ఒత్తిడి చేస్తూ సబ్సిడీ బిల్లులతో మాకు ఏం సంబంధం లేదని, మొత్తం మీరే కట్టాలని జులుం చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఒక వేళ ప్రభుత్వం ఆ బిల్లులు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లించని యెడల ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, కానీ సెలూన్ షాప్ యజమానులపై కాదని అన్నారు. అలాగే ప్రభుత్వం కూడా సబ్సిడీ బిల్లుల



విడుదల చేసి కరెంట్ డిస్‌కనెక్ట్ కాకుండా చూడాలని, కనుక ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు సెలూన్ షాపుల వద్దకు పోయి విద్యుత్ బిల్లులు వసూలు చేయడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలా జరగనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులను సమీకరించి విద్యుత్తు శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ విషయంపై సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీ అధికారి వెంటనే స్పందించి బిల్లులు వసూలు చేయకుండా అధికారులకు సూచన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ములుగు మండలాధ్యక్షులు వేల్పుకొండ శరబంధం, ముదురాని రామకృష్ణ, పట్టణ శాఖ అధ్యక్షుడు మండల సంపత్, ఉపాధ్యక్షుడు వేల్పుగొండ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కడగుట్ట తండాలో దుర్గమ్మ పండుగ

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల పరిధిలోని కడగుట్ట తండాలో నిర్వహించిన దుర్గమ్మ పండుగ వేడుకలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. గ్రామస్థుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఝాన్సిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల ఐక్యతకు, సాంప్రదాయాలకు ఇలా



ంటి పండుగలే నిదర్శనమన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగ జరుపుకోవడం సంతోషకరమని, గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు., యువత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మొబైల్ రిపేరింగ్, బైక్ మెకానిక్, ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, సీసీటీవీ ఇన్‌స్టాలేషన్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ వంటి శిక్షణా కార్యక్రమాలు ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సంస్థ డైరెక్టర్ బాస రవి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 18 నుండి 50 సంవత్సరాలలోపు వయసు ఉండాలని, తెలుగు రాయడం, చదవడం వచ్చి ఉండాలని, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంస్కృతి విహార్ టీటీడీసీ, హసన్‌పర్తి, వరంగల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## రుణాలకు దరఖాస్తు గడువు పెంపు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం జనగామ ఆధ్వర్యంలో ఉపాధి నిమిత్తం అందించే రుణాలకు దరఖాస్తు గడువును ఏప్రిల్ 8 వరకు పొడగించినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ మాధవి లత ఒక ప్రకటనలో తెలిపారు. ఈవీ టూవీలర్, ఈవీ త్రీవీలర్, సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోలేర్‌తోపాటు కొత్తగా పాడి గేదెల పెంపకం పథకం చేర్చడం జరిగిందని కావున అందరు గమనించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### డివైడర్ను ఢీకొని వ్యక్తి దుర్మరణం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లా కేంద్రం లోని మంజూర్ నగర్ ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సీఆర్ నగర్ కు చెందిన పుదమి రాజు (43) బైక్ పై మంజూర్ నగర్ నుంచి ఇంటికి వెళ్తుండగా, ప్రమాదవశాత్తు రోడ్డు మధ్యలోని డివైడరు ఢీకొన్నారు. తీవ్ర గాయాలపాలైన రాజు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హాస్టళ్లకు గ్యాస్ కొరత.. లేకుండా చూడాలని వినతి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలకేంద్రంలోని హాస్టళ్లకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని కోరుతూ సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం గిరిజన సహకార సంస్థ ఎండికి వినతి పత్రాన్ని అందించారు.పేద విద్యార్థులు చదువుకుంటున్న హాస్టళ్లలో గ్యాస్ కొరత ఏర్పండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,సిలిండర్ల కొరతతో విద్యార్థులకు భోజన సౌకర్యాలు ఎదురౌతున్నాయని అన్నారు.హాస్టళ్లకు సరిపడా గ్యాస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,గ్యాస్ కొరతతో విద్యార్థుల భోజన సౌకర్యానికి ఆటంకం కలగకుండా తక్షణమే సరఫరా క్రమబద్దీకరించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యులు గడ్డం స్వామి,చీర్లవంచ చంద్రశేఖర్,పడాల రాజమౌళి,మహ్మద్ బిన్ అలి పాల్గొన్నారు.

## ఎస్‌టి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సర్పంచ్

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మంలకేంద్రంలోని ఎస్టీ వసతి గృహాన్ని స్థానిక సర్పంచ్ హసీనా బానో అక్బర్‌ఖాన్ మంగళవారం సందర్శించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం,సౌకర్యాలు అందించాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యులు చీర్లవంచ చంద్రశేఖర్,గడ్డం స్వామి, పడాల రాజమౌళి,మహ్మదర్ బిన్ అలితదితులు పాల్గొన్నారు.

## బెట్టింగ్‌లతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

### టేకుమట్ల ఎస్ఐ జి అమూల్య

**ప్రజాపక్షం/టేకుమట్ల ః** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు కొనసాగుతున్న నేపథ్యంలో మండలంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని టేపుతామని ఎస్ఐ జి అమూల్య హెచ్చరించారు. మండల వ్యాప్తంగా బెట్టింగ్ నిర్వహకులపై ఆన్‌లైన్ బుకీలపై ప్రత్యేక పోలీస్ బృందాలతో నిరంతరం నిఘా ఏర్పాటు చేశామని అన్నారు.బెట్టింగ్‌లకు పాల్పొన్న, ప్రోత్సహించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చుని ఆశతో బెట్టింగ్ ఉచ్చులో యువత పడకూడదని సూచించారు.శ్రమించకుండా వచ్చే సొమ్ము శాశ్వతం కాదని అది మీ భవిష్యత్తును అంధకారం చేస్తుందని తెలిపారు.

# అల్లాదుర్గం నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

ప్రధానమంత్రి కార్యాలయంలో వినతి

అసెంబ్లీ సాధన సంఘం అధ్యక్షుడు బ్రహ్మం




ALLADURG ASSEMBLY NIYOJAKAVARGA SADHANA SAMITHI

REGD NO: 162 - OF - 2016

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మెదక్ జిల్లా లోని అల్లా దుర్గం కేంద్రంగా కొత్త శాసనసభ నియోజకవంర్గ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం న్యూఢిల్లీ లోని ప్రధానమంత్రి కార్యాలయంలో అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంఘం అధ్యక్షులు కంచరి బ్రహ్మం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ, జిల్లాల పునర్విభజనలో అల్లాదుర్గం సబ్ డివి జన్ కేంద్రంగా ఏర్పాటు అయిందని, దీంతో పరిపా లన పరంగా ప్రజలకు మెరుగైన పాలన అందుతుం దని పేర్కొన్నారు. ఈ ప్రాంతం చరిత్రత్మకంగా, ప్రముఖమైందని కాకతీయుల కాలంలో అభివృద్ధి చెందిన ఈ ప్రాంతం శిల్పకళ వైభవాన్ని ప్రతిబిం బిస్తూ శీలం కోటగా ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రముఖ దేవాలయాల అయిన రేణుక ఎల్లమ్మ దేవాలయం, వీరభద్ర స్వామి ఆలయం, బేతాళ స్వామి ఆలయాలు ప్రసిద్ధ పుణ్యక్షే త్రాలుగా ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయని తెలి పారు. నేషనల్ హైవే 161 రహదా రికి అనుకుని ఉండడం వల్ల రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉందని, 379 సర్వే నెంబర్లో ప్రభుత్వ భూమి విస్తారంగా ఉండటం వల్ల అభివృద్ధికి అను కూలంగా ఉంటుందన్నారు. జూనియర్ సివిల్ కోర్ట్, సీఐ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, ఐసిడిఎస్, ప్రభుత్వం కళాశాలల, గురుకుల పాఠశాలలు కొన సాగుతున్నాయని, భౌగోళికంగా అల్లాదుర్గం పరిస రాల మండలాలకు మధ్యలో ఉండి పరిపాలనప రంగా అనువైన ప్రదేశమని ప్రజలకు మెరుగైన సేవలు లభిస్తున్నాయన్నారు. 2017 నుండి 2024 వరకు ప్రధానమంత్రి కార్యాలయం, భారత ఎన్నికల కమిషన్ కు వినతి ప త్రాలు సమ ర్పించడం జరి గిందని అల్లాదుర్గం కేం ద్రంగా, రేగోడు, పెద్ద శంక రంపేట మండలాలను కలుపుకొని అల్లాదుర్గం కేంద్రంగా నూతన అసెంబ్లీ ని యోజకవర్గంగా ఏర్పాటు చేయాలని, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని వినతిపత్రంలో కోరారు.

## ఉద్యోగి చేసిన సేవలు గుర్తుండిపోతామయే జిల్లా విద్యాధికారిని విజయ

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** వృత్తిలో చేసిన సేవలు చక్కని గుర్తింపునిస్తాయని జిల్లా విద్యార్థి గారిని విజయ అన్నారు మంగళ వారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తడగంటి ఓం ప్రకాష్ ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారిని విజయ మండల ఎంఈఓ బాలరాజు హాజర య్యారు. ముందుగా ఓం ప్రకాష్ సహచర ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు బంధు మిత్రుల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన పలువురు ప్రము ఖులు ఓం ప్రకాష్ ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలను కొనియాడారు కార్యక్ర మాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాధికారిని విజయ మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని తరగతి గది నుండి దేశ భవి ష్యత్తును నిర్ణయించే స్థాయికి ఉపాధ్యా యుడు కృషి చేస్తాడని అన్నారు. ఓం ప్రకాష్ నలుగురితో కలిసిపోయే వ్యక్తి అని ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతోమందికి సహాయ సహకారాలు అందించాలని అలాంటి ఉన్నతమైన వ్యక్తి పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో కుటుం బంతో గడపాలని తన వంతు సాయంగా నలుగురికి సేవ చేయాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఓం ప్రకాష్ అనిత దంపతులకు బంధువులు స్నేహితులు తోటి ఉపాధ్యాయులు పూలమా లలు వేసి శాలువాలతో సత్కరించి జ్ఞాపిక లను అందజేశారు. ఓం ప్రకాష్ మాట్లా డుతూ, కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉపా ధ్యాయ వృత్తి ఎంతో మనశ్శాంతినిచ్చిందని ఉపాధ్యాయునిగా సేవలందిస్తూనే ఎంతో మందికి సహాయ సహకారాలు అందించా లని ఉపాధ్యాయ వృత్తిలో సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే శారు. సాజితాలి ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, సిఆర్పిలు ఆంజనేయులు, అంజయ్య, మిత్ర బృందం మాజీ సర్పంచ్ కాలేరు ఆంజనేయులు, రాందాస్ పల్లి శ్రీని వాస్ యాదవ్ ముదిరాజ్, సంఘం మండల అధ్యక్షులు మాటూరి శాఖయ్య, ఓబలాషి సత్యనారాయణ గౌడ్, చంద్రం వెంకట్ గౌడ్, అడ్వకేట్ తడకంటి శ్రీధర్, కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్ధాంతరంగా నిలిచిన అసంపూర్తి భవనాలు పూర్తి

వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్



**ప్రజాపక్షం / గజ్వేల్:** మున్సిపల్ పరిధిలో అసంపూర్తి భవ నాలను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్, ప్రజ్ఞాపూర్ ప్రాంతాలలో అర్ధాంత రంగా నిలిచిపోయిన వివిధ భవనాలను ఆయన పరిశీ లించి మాట్లాడారు. గజ్వేల్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మూడు బస్టాండ్ నిర్మాణాలను చేపట్టగా, కొసరు పనులతో నిలిచిపోయినట్టు తెలిపారు. ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై చేపట్టిన పనులు ప్రభుత్వం మారడంతో నిలిచిపోయినట్లు విమర్శించారు. బస్టాండ్ నిర్మాణ పనులు పనులను వెంటనే ప్రారంభించి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని కోరారు. అలాగే గజ్వేల్ నడిబొడ్డున, తూప్రాన్ రోడ్డులో బస్టాండ్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్న ప్పటికీ వినియోగంలోకి తేవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనట్లు ఆరోపించారు. ట్రాఫిక్ నియంత్రించడానికి మున్సిపాలిటీ చుట్టూ 16 కిలోమీటర్ల రింగ్ రోడ్డును రూ 250 కోట్లతో పూర్తి చేయగా, కోర్టు కేసుల కారణంగా 100 మీటర్ల రోడ్డు పని పెండింగ్లో ఉందని చెప్పారు. కాగా ఈ పెండింగ్ పనిపై కాంగ్రెస్ పట్టించుకోవడంలేదని నిలదీ శారు. కోర్టు భవన నిర్మాణ పనులు చేపట్టాలని, కోట మైసమ్మ నుండి రోడ్డు పనులు పూర్తి చేయాలని, కేసీఆర్ ప్రభుత్వం పెండింగ్ పనుల కోసం మంజూరు చేసిన రూ. 180 కోట్లను వెంటనే రిలీజ్ చేయాలని స్పష్టం చేశారు. లేని పక్షంలో మంత్రులు వివేక్, పొన్నం ప్రభాకర్ పర్యటనలు అడ్డుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మా బాయి నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, నేతలు మన్నే రూప వెంకటేష్, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, మామిడి శ్రీధర్, గోలి మమత సంతోష్ గుప్త, కోట బాబు, కొలిచెల్మే భవాని కరుణాకర్, కప్ప మమత పోచయ్య, భాగ్యలక్ష్మి కనకసేన, దుర్గాప్రసాద్, మార్కంటి కనకయ్య, కొలిచెల్మే స్వామి, అహ్మద్, ఉమర్, స్వామి చారి, వెంక టేష్, ఎక్కలదేవి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/కొల్చారం:** రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు వేసిన పంటలకు నీటిని విడుదల చేయ కుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగూరు ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆనకట్టకు రావాల్సిన నీటిని స్థానిక కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితోనే ప్రభుత్వం అడ్డుకుంటోందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మా రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మార్చి 23న 0.3 టీఎం సీల నీటి విడుదలకు ప్రభుత్వం జీవో జారీ చేసినా, ఇప్పటి వరకు నీటి విడుదల జరగకపోవడం వెనుక కాంగ్రెస్ నేతల ఒత్తిడే కారణమని ఆరోపించారు.మంగళవారం కొల్చారం మండలం తుక్కాపూర్ వద్ద రైతులతో కలిసి ఎండిపోయిన మంజీరా నదిని పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంజీరా తీర గ్రామాలు, ఘనపూర్ ఆయకట్టు కింద సాగు చేసిన లక్షల ఎకరాల వరి పంటలు నీటి కోసం ఎండిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అప్పులు చేసి, బంగారం తాకట్టు పెట్టి, వడ్డీలకు డబ్బులు తెచ్చి పంటలు సాగు చేస్తే ప్రభుత్వం మాత్రం చుక్కనీరు ఇవ్వకుండా చేతులు ముడుచుకుని కూర్చుందని విమర్శించారు. అసెం బ్లీలో ప్రశ్నించాకే ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, కానీ స్థానిక కాంగ్రెస్ నేతల ఒత్తిడికి తలొగ్గి అమలు చేయడం లేదన్నారు. రైతుబంధు డబ్బులు ఇవ్వలేదు, పంట బీమా లేదు, ఇప్పుడు కనీసం నీరు కూడా ఇవ్వకపోతే రైతులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. గతంలో కేవలం మూ డు టీఎంసీల నీరు ఉన్న సమయంలో కూడా రైతుల పంట ల కోసం నీరు విడుదల చేశారని, ఇప్పుడు సింగూరులో తొమ్మిది టీఎంసీల నీరు ఉన్నా రైతుల పంటలు కాపాడేం దుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం దారుణమన్నా రు. కాంగ్రెస్ నాయకుల రాజకీయ కక్షలకు రైతుల పంట లను బలి చేస్తున్నారని ఆరోపించారు. మంజీరాలో చుక్క నీరు లేక రైతులు గుంతలు తవ్వి, మోటార్లు పెట్టి, పైపులు వేసి నీటి కోసం పోరాడుతున్నా ఫలితం లేకుండా పోతోం దన్నారు. పంటలు కళ్లముందే ఎండిపోతుంటే ప్రభుత్వం, స్థానిక కాంగ్రెస్ నాయకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే సింగూరు నుంచి నీరు విడుదల చేయకపోతే రైతులతో కలిసి మంజీ రాలోనే ధర్నా చేస్తామని, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఎమ్మెల్యే హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల పోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి, సర్పంచులు దొడ్ల ఆంజనేయులు, యోహాన్, ఉప సర్పంచ్ ఆరే రవీందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, యువత విభాగం అధ్యక్షులు తూనికపల్లి సంతోష్ రావు, నాయకులు మోత్కు మల్లేశం, చిట్యాల యాదయ్య, సాయిని సిద్ధిరాములు, గౌరీ శంకర్, వేమారెడ్డి, గోదావరి, ధనరాజ్, సురేష్ గౌడ్, గోపాల్ గౌడ్, పాల్గొన్నారు.



## సిసిరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని కొత్తచెరువు గ్రామపంచా యతీకి సిసి రోడ్ల నిర్మాణ నిమిత్తం నాలుగు లక్షల రూపాయలు మంజూరు కావడంతో మంగళవారం రోజున సర్పంచ్ మూఢ్ దన్ సింగ్ ఉప సర్పంచ్ పుల్ సింగ్ సిసి రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. సర్పంచ్ దన్సింగ్ మాట్లాడుతూ, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకెళ్తానని తండా అభివృద్ధికి ఆవుల రాజి రెడ్డి గారి సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, తాండ వాసులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు లీకేజ్

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రలో మర్పల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో రేగోడ్ పెద్ద శంకరంపేట వెళ్లే మిషన్ భగీరథ నీరు లీకేజ్ కావడంతో నీరు వృధాగా పోతున్నాయని గత వారం రోజులుగా వృధాగా పోతున్న అంధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తిత్వం చేస్తున్నారు ఉన్నదాధికారులు స్పందించి మరమతలు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పంచాయతీరాజ్ డిప్టికి వీడ్కోలు సమావేశం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలం లోని పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీఈగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ పదవి విరమణ పొందారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పదవీవిరమణ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. పలు శాఖ అధికా రులు ఆయనకు గజమాల, శాలువతో సత్కరించి వీడ్కోలు పలికారు. వివిధ శాఖల అధికారులు, తహసిల్దార్ మల్లయ్య, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి, ఏఈ రమేష్, విజయ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు దేశ్ పాండే, గజ్జాడ కిషన్, పిరియా నాయక్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, శేఖర్, ఉపాధ్యక్షుడు సాయిబాబా, చిల్వర్ గ్రామం సర్పంచ్ శశిధర్ రెడ్డి, శ్రీశైలం, సర్పంచ్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ప్రభు, సురేష్ , శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట:** మెదక్ జిల్లా ఎస్పి డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్య క్రమంలో భాగంగా మంగళవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి, అల్లాదుర్గం ఎస్సై శంకర్, ఆధ్వ ర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. లయన్స్ క్లబ్ బోధన్ వారి సహకారంతో కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, టూవీలర్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వ హించారు. కంటి చూపు సమస్యల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తగా డ్రైవర్లకు కళ్లజోళ్లు అందజేశారు. పరీక్షల సందర్భంగా కంటి సమస్యలతో బాధపడుతున్న పదిమందికి ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సిఫారసు చేశారు. పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులకు శకుస్థాపన

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామంలో 2, 5వ వార్డులలో సీసీరోడ్డు, అండర్గ్రౌండ్ డ్రైనేజీ పను లకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, గ్రామ సర్పంచ్ మోకాళ్ల నవీన్ చేతులమీదుగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. మురలీగౌడ్, మాజీ ఎంపీటీసీ ధర్మా రెడ్డి, సీనియర్ నాయకులు నవీన్గుప్తా, మాధవరెడ్డి, ఉపసర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు బేరి సాయికుమార్, హరీశ్, లక్ష్మ ణ్, గణేష్, ఎలేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమోరాలు ఏర్పాటు చేయాలని కం(ట్రోలర్‌కు వినతి



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ బస్టాండ్‌లో తరుచుగా జరుగుతున్న దొంగతనాలను నియంత్రించేందుకు వెంటనే సీసీ కెమోరాలను ఏర్పాటు చేయాలని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో సొమవారం కంట్రోలర్ లకావత్‌హరినాయక్ కు వినతి పత్రం ఇచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌లో పెరుగుతున్న రద్దిని దృష్టిలో పెట్టుకుని రవాణశాఖ ఆధ్వర్యంలో సీ సీ కెమోరాలను ఏర్పాటు దొంగతనాలను నియంత్రించేందదుకు స్థానిక ఎమ్మెల్యే బి సి రవాణ మంత్రి పొన్నం మ ప్రభాకర్ దృష్టి పెట్టాలని కొరారు. రెండు కోట్లతో ఆధునికరించిన బస్టాండ్‌లో పోలీస్ నియంత్ర గాని యంత్రాంగా నియంత్రణ సరిగా లేక పోవడంతో తరచుగగా దొంగతనాలు జరుగుతున్నయని అన్నారు. రెండు కోట్లు ఖర్చు పెట్టి పాతవాటికి పూత గంధం పెట్లుగా చేసినారు తప్ప కొత్తగా ఏమీ లేదని ప్రయానికులకు ఫ్యానుల్లు , సౌకర్యం సరిగా లేవని నూతనంగా కట్టిన మరుగు దొడ్లు ఎక్కడి అక్కడే ఊడిపోతున్నయని ఆరోపించారు. వర్షకాలం వస్తే బస్టాండ్‌లో వరదతో మళ్లి పాత కథ ముందుకు వస్తుందని ఎందుకు రెండు కోట్లు పెట్టి బస్టాండ్‌ను రిపెరు చేసినట్లుని నిలదీశారు. మరో రెండు కోట్లు పెడితె సిద్దిపేటలో తరహ కొద్దిపాటి ఎత్తులో నూతనంగా నిర్మిస్తే మరో 20 ఏళ్లు ప్రయానికులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండ ఉండేదని సూచించారు. నాలుగు జిల్లాల సరిహద్దులో ఉన్న హుస్నాబాద్ బస్టాండ్‌కు ఇక్కడ నుండే వివిధ వ్యాపారాలు, ఉన్నత విద్యల కోసం హన్మకొండ , కరీంనగర్, సిద్దిపేట జిల్లాలకు కళాశాలలకు వెళ్లు విద్యార్థులకు సౌకర్యాంగా ఉంటుందని వాటిని దృష్టిలో పెట్టుకుని వెంటనే సౌకర్యాలు కల్పించి సీసీ కెమోరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో కి చుట్టు ఉన్న దాదాపు 100 గ్రామాల ప్రజలు, రైతులకు వివిధ రకాల ఆవసరాలకు నిమిత్తం హుస్నాబాద్‌కు రాక పోకలు వీలు ఉంటుందని అన్నారు. రాత్రి వేళల్లో దూర ప్రాంతాలను వెళ్లు ప్రజలకు బస్సులు సౌకర్యం లేకుంటే ఇక్కడ పడుకునే ఏలాంటి లాడ్జిలు లేనందున బస్టాండ్ ప్రాంగణంలో వసతి కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడును మల్లికార్జున్‌రెడ్డి కొరారు. యాసశ్రీనివాస్, కందుకూరి సతీష్‌లు పాల్గోన్నారు.

## బెజ్జంకి పిహెచ్‌సిలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బెజ్జంకి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని మాధూరి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

## నేడు గొల్లపల్లిలో భూ రీ సర్వేపై గ్రామ సభ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** నేడు మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో భూ రిసర్వే పై గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నిర్మల మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం అవరణలో ఉదయం 10 గంటలకు భూ రీ సర్వేపై నిర్వహించే గ్రామ సభకు అధికారులతో పాటు గ్రామస్థులు విధిగా హాజరు కావాలని ఆమే కోరారు.

## సిసి రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కోసం సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. గ్రామీణ ఉఫాదిహామీ పథకం ద్వారా మంజూరై నిధులతో సిసి రోడ్ల నిర్మాణం కోసం మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా మొక్కజొన్న పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు మందల రవీందర్ రెడ్డి, డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అకాల వర్షాలతో మొక్కజొన్న కల్లాలపై తడిసి పోయి రైతులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు.

## ఆకాల వర్షంతో తడిసిన మక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### బిఆర్‌ఎస్ నాయకుల డిమాండ్

**హుస్నాబాద్ / ప్రజాపక్షం :** సోమవారం రాత్రి , మంగళవారం తెల్లవారుజామున కురిసిన ఆకాల వర్షంతో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మకానికి తెచ్చిన మక్కలు మార్కెటింగ్ అధికారులు సకాలంలో కాంట వేయకపోవడంతో రాత్రి కురిసిన వర్షానికి మక్కలు తడిసి ముద్దయినట్లు వాటిని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలని బిఆర్ ఎస్ ఆధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జుణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆకాల వర్షంతో తడిసి మక్కలను బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాం కష్ట పడి పండిచిన పంటను రైతులు అమ్మకానికి తెస్తే ఆధికారులు మాత్రం సకాలంలో స్పందించడం లేరని వారి నిర్లక్ష్యానికి రైతులు నష్టలపాలు అవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వా కోనుగోళల్లు మొదలు పెట్టి 20రోజులు కావస్తున్న నేటికి కేవలం నాలుగు వేల క్వింటాల్లు మాత్రమే కొనుగోలు చేశారని రైతుల తెచ్చిన పంటను వెంట వెంటనే కొనుగోలు చేస్తే రైతులకు నష్టం జరిగేది కాదని అన్నారు. ఇప్పటికైన రైతులు తెచ్చిన మక్కలను గాని ఇతర పంటలను



వెంట వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్, దొంతరవేని శ్రీను, మేకల వికాస్‌యాదవ్, బత్తు ల కొమురయ్య, బొజ్జ హరీశ్, కె సతీస్‌లు పాల్గోన్నారు.

## తడిచెత్తను పొడి చెత్తను వేరు వేరుగా ఇవ్వండి

### మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** పట్టణంలో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండలాంటే ముందు తడిచెత్త పొడి చెత్తను , పరిసరాల పరిశుభ్రత కొసం ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్షి పట్టణ ప్రజలను కొరారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతిప్రణాళికల కార్యక్రమంలో బాగంగా మంగళవారం పట్టణంలో 11వ వార్డులో చెత్త విభజనపై కాలనివాసులకు ఆవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన నియమనిబందలనలను ప్రతి ఒక్కరు పాటించి ప్లాస్టిక్ కవర్ల వాడకం ను పూర్తిగా మానుకొని చే సంచులను ఉపయోగించుకుని పట్టణ పరిశుభ్రతుకు సహకరించాలని కొరారు.ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్‌సర్ వ్యాదులవస్తాయని భూమిలోని కలుసితమై ఆనేక రోగాలు వ్యాపిస్తాయని అన్నారు. మనం మన చుట్టు ఉన్న పరిసరాలను కాపాడుతేనే ప్రభుత్వం చేపడుతున్న ఆనేక సంక్షే మ పథకాలను మీరు ఉపయోగించుకుని పట్టణ ఆభివృద్దిలో పాలు పంచుకోవాలని అన్నారు. వైస్‌చైర్మెన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు వరప్రసాదు, ఎస్ ఐ బాల ఎల్లం, మున్సిపల్ ఆధికారులు పాల్గోన్నారు.

## సిద్దిపేట యువకుడు బెంగుళూరులో ఆత్మహత్య

**ప్రజాపక్షం/సిద్దిపేట:** బెంగుళూరులో ఉద్యోగం చేస్తూ యువతితో సహ జీవనం చేస్తున్న సిద్దిపేటకు చెందిన యువకుడు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం బెంగుళూరులో చోటు చేసుకుంది.అక్కడి పోలీసులు తెలిపిన వివరాల మేరకు సిద్దిపేట జిల్లా ములుగు మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన బాబు రెడ్డి (33) బెగుళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పని చేస్తూ అక్కడే అపార్మెంట్‌లో యువతితో సహ జీవనం చేస్తూ ఉంటున్నాడు.యువతి ఇంటి సామాగ్రి తేవడానికి బయటకు వెళ్ళిన సమయంలో బాబు రెడ్డి తను ఉంటున్న అపార్మేంట్‌లో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు.ఇంటికి వచ్చిన యువతి అది చూసి షాక్‌కు గురయ్యింది.దీంతో 7 అంతస్తుల భవనం పై నుండి దూకి తాను ఆత్మహత్య చేసుకుంది.ఘటనా స్థలానికి చేరుకున పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడు బాబు రెడ్డి వద్ద సుసైడ్ నోట్ లభించిందని పోలీసులు తెలిపారు.మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు.ఇద్దరు సహ జీవనంలో ఉన్నట్లు ఆరువురి ఇంట్లో తెలియదని తెలిపారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నాయకులకు అవకాశం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ విస్తరణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు చెందిన ఇద్దరికీ రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం దక్కింది. భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి, కాటారం మండల బిజెపి నాయకులు చల్ల నారాయణరెడ్డి కి బిజెపి రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం దక్కింది. గతంలో చందుపట్ల కీర్తి రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా పనిచేసే ఉన్నారు. ఇది మరొకసారి అవకాశం రావడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నాయకులకు చోటు దక్కడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యోగి చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

### టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



**ప్రజాపక్షం/మెదక్ :** ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో చేసిన సేవలే తమకు గుర్తింపునిస్తాయని టీఎన్జీఓ మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ తెలిపారు. మంగళవారం స్థానిక టీఎన్జీఓ భవన్‌లో పశుసంవర్ధక శాఖలో విలేజ్ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా 29 సంవత్సరాలు సేవలు అందించి ఉద్యోగ విరమణ గావిస్తున్న కోటాల హరి శంకర్ అభినందన సభ కార్యక్రమంలో మాట్లాడారు. వెటర్నరీ ఉద్యోగులు నోరులేని మూగజీవాల సంరక్షణ బాధ్యతగా విధులు నిర్వహిస్తూ గ్రామంలోని రైతుల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని వారి సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా వెటర్నరీ అధికారి వెంకటయ్య టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి హరిశంకర్ దంపతులను శాలువా పూలమాలతో సత్కరించారు. టీఎన్జీఓ జిల్లా సహాధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు యండి ఫజులుద్దీన్, కోటి రఘునాథరావు, సంయుక్త కార్యదర్శి శివాజీ, వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బిస గోపాల్, లింగమూర్తి, టీఎన్జీఓ ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యకర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, వెటర్నరీ డాక్టర్లు రేఖ, కావ్య, సుదర్శన్, చెన్నయ్య తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## దాచారంలో ఘనంగా సీతారామచంద్ర స్వామి రథోత్సవం



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని దాచారం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవ వేడుకలు సర్పంచ్ బైర మానస రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో మంగళవారం అత్యంగా వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా రథాన్ని పూలతో సుందరంగా అలంకరించి సీతారాముల ఉత్సవ మూర్తులను భక్తులు జై శ్రీరామ్ నామస్మరణతో రథాన్ని గ్రామంలోని పుర వీధుల వెంట ఊరేగింపుగా నిర్వహించారు.ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఎల్లవేళల సుఖఃశాంతులతో అనందంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.ఉత్సవాల్లో గ్రామస్తులతో పాటు ఆయాగ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హజరై పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ మిత్ర

### నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఆవకాశాలు




**ప్రజాపక్షం/బెజ్జంకి:** ఉద్యోగం లేని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు సిద్దిపే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ మిత్రను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ బి.సౌజన్య మంగళవారం ఒక ప్రకనలో తెలిపారు. మండల పరిధిలోని చెలిమెడ ఫీడ్స్ తోటపల్లిలో సూపర్వైజర్ 2,డెలివరీ డాట్‌కామ్ బెజ్జంకిలో డెలివరీ బాయ్స్ 8,పిహెచ్‌సి బెజ్జంకిలో స్వీపర్‌కు 1,బెజ్జంకి సానిటరీ వర్కర్‌గా 5,నర్సింహులపల్లిలోని వైట్ ఫీల్డ్ లో 25 లేబర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల అభ్యర్థులు పోలీస్టేషన్‌లో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.